
# సత్యవాక్కు

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

HAPPY NEW YEAR 2013

**JANUARY-2013**

సంవత్సర చందా రూ.50/-

క్రీస్తుసంఘములు సమర్పించు

సత్యవాణి T.V. కార్యక్రమములను

ప్రతి ఆదివారము సాయంత్రం 6:00గం॥లకు శుభవార్త

ప్రతి బుధవారం సాయంత్రం 6:30 ని॥లకు రక్షణ

ప్రతి గురువారం మధ్యాహ్నం 2:30 ని॥లకు రక్షణ

ప్రతి శనివారం ఉదయం 8:00 గం॥లకు ఆరాధన

ఛానల్‌లలో వీక్షించండి.

ఉచిత బైబిల్ కరస్పాండెన్సు కోర్సులో చేరండి.ఆకోర్సు పూర్తిచేసి ఒక బైబిలును ఉచితముగా బహుమతి పొందండి.ఈ రోజే మాకు వ్రాయండి.మీ ఇరుగుపొరుగు వారు కూడా ఈ కోర్సు చేయవచ్చును.

మా అడ్రస్

**సత్యవాణి**

**పోస్ట్.బాక్స్‌నెం.80,**

**కాకినాడ.ఎ.పి.**

**533 001**

**ఫోన్:0884 - 2363722**

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 33 | జనవరి - 2013 | సంచిక - 6

## విశ్వాసమనగా నేమి ?

### (What is Faith)

క్రైస్తవులగుటకు మన కుండ వలసిన విశ్వాసమును గూర్చి ఈనాడు కొంత తెలిసికొందము. మన కర్పించబడిన ఋజువులను నమ్ముటయే విశ్వాసము అని చెప్పుకొనవచ్చును. మానవుని హృద యములో దైవిక విశ్వాసమును కలుగ జేయుటకు బైబిలు దైవఋజువుల నర్పించుట కీయబడిన గ్రంథము. "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను; అని యీగ్రంథమందు వ్రాయబడి యుండలేదు గాని యేసు దేవుని కుమారు డైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందు నట్లును ఇవి వ్రాయబడెను" అని యోహాను 20:30, 31లో వ్రాయబడి యున్నది. ఇట్టి సాక్ష్యమును ఎరుగనంత కాలము విశ్వాసము కలిగియుండుట అసాధ్యము. "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువునై యున్నది" యని అపొ. పౌలు నిర్వచించెను (హెబ్రీ 11:1). పరలోకము, నిత్యజీవము అను వాటిని చూడ లేకపోయినను, అవి

యున్నవని దృఢముగానమ్ముట విశ్వాసము. దేవుని గాని, యేసుక్రీస్తును గాని, పరిశుద్ధాత్ముని గాని మనము చూడలేక పోయినను వారు ముగ్గురుఏకమై ఒకే దేవుడై యున్నారని నమ్ముట విశ్వాసము. అట్టి విశ్వాసము దేవుడిచ్చిన ఋజువులపై ఆధారపడియున్నది.

ఎట్లు కలుగును ?

అయితే మనకు విశ్వాసము ఎట్లు కలుగును? పరిశుద్ధాత్ముడు మన హృదయములో అద్భుతరీతిగ విశ్వాసమును కలుగజేయును అని కొందరు అభిప్రాయపడుదురు. అది నిజమైన యెడల మానవులందరు విశ్వాసులు కావలసినదే. ఏలయనగా దేవుడు పక్షపాతి కాదు అని అపొ.కా 10:34 చెప్పుచున్నది. తన వాక్యము ద్వారా దేవుడు మనలను విశ్వాసులనుగా చేయును. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లు" ఇవి (అనగా క్రొత్త నిబంధనలోని సంగతులు) వ్రాయబడెను అని యోహాను పలికెను. "వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తుని గూర్చిన మాటవలన కలుగును" అని రోమా 10:17 లో వ్రాయబడి యున్నది. గనుక క్రీస్తు సువార్తను మనము వినుట ద్వారా గాని లేక చదువుట ద్వారా గాని మనకు విశ్వాసము కలుగును. దేవుని వాక్యము ప్రకటింపబడకను, చదువబడకను యున్నప్పుడు విశ్వాసము కలుగుట అసాధ్యము. అందువలన సర్వసృష్టికి సువార్తప్రకటింపబడవలెను. వారు విశ్వసించపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు? " అని రోమా 10:14 లో వ్రాయబడి యున్నది.

అవుసరమా ?

దేవునియందు విశ్వాసము కలిగి యుండుట అవుసరమా? యని మీర డుగవచ్చును. దానికి బైబిలు ఇట్లు జవాబిచ్చుచున్నది: "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువానికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6). "నేను ఆయనను, (అనగా దేవుని కుమారుని) అని మీరు విశ్వసింపనియెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని" యేసు చెప్పెను (యోహాను 8:24). మన హృదయములు విశ్వాసమువలన పవిత్ర పరచబడునని అపొ.కా. 15:9 చెప్పుచున్నది. పాపులు విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడుదురని రోమా 5:1 చెప్పుచున్నది. మనము రక్షణ పొందుటకు విశ్వాసము అతి ప్రాముఖ్యమైన ఒక షరతు అని అపొ.కా. 16:31లోను మార్కు 16:16లో వ్రాయబడి యున్నది. నీతి

మంతుడు విశ్వాసమూలమున జీవించును అని రోమా 1:17లో వ్రాయబడి యున్నది. క్రైస్తవులు వెలిచూపు వలన కాక విశ్వాసము వలననే నడుచుకొనవలెనని 2 కొరింథీ 5:6లో వ్రాయబడియున్నది.

మానవుడు విశ్వాసముతో విధేయత చూపించునప్పుడు రక్షించబడును. విధేయత చూపించని విశ్వాసము విశ్వాసము కాదు. రక్షించబడుటకు విశ్వాసము ఒక్కటి మాత్రమే చాలదని దైవ వేదము బోధించుచున్నది. "యూదుల అధికారులలో కూడ అనేకులు ఆయన యందు (యేసునందు) విశ్వాసముంచిరి గాని, సమాజములో నుండి వెలివేయ బడుదుమేమోయని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పు కంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి" యని యోహాను 12:42లో వ్రాయబడి యున్నది. భక్తుడైన యాకోబు ఇట్లు వ్రాసెను: "నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాస మతని రక్షింపగలదా? ..... విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును ........దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. ఆలాగునమ్ముట మంచిదే; దయ్యములును నమ్మి వణకుచున్నవి. వ్యర్థుడా, క్రియలులేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలిసికొనగోరుచున్నావా? మన పితరుడైన అబ్రహాము తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠము మీద అర్పించినప్పుడు అతడు క్రియల వలన నీతిమంతుడని తీర్పు పొందలేదా? విశ్వాసము అతని క్రియలతో కూడి కార్యసిద్ధి కలుగజేసెననియు, క్రియల మూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమైనదనియు గ్రహించుచున్నావుగదా...... మనుష్యుడు విశ్వాస మూలమున మాత్రము కాక క్రియల మూలముననునీతిమంతుడని యెంచబడునని మీరు దీనివలన గ్రహించితిరి..... ప్రాణము లేని శరీరము ఏలాగు మృతమో ఆలాగే క్రియలులేని విశ్వాసము మృతము" (యాకోబు 2:14-26).

మనము చదివిన వాక్యభాగములో విశ్వాసము ఒక్కటి మాత్రమే ప్రయోజనము లేనిదగునని, అది క్రియలతో కూడి యుండనిదే మృతమైనదని, దయ్యములకున్నటువంటి విశ్వాసమువంటి దగునని గమనించితిమి. అబ్రహాము తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠము మీద అర్పించి తన విశ్వాసమును నిరూపించుకొనెను. అప్పుడది అతనికి నీతిగా యెంచబడెను. నేడు క్రీస్తునందు నీకున్న విశ్వాసము యెట్టిది? ఆయన మాట ప్రకారము నీవు మారుమనస్సుపొంది, ఆయన నామము

ను బహిరంగముగా ఒప్పుకొనుచు, బాప్తిస్మము పొందునంత వరకు నీవు ఆయనకు లోబడగలవా ? అటుతరువాత నమ్మకమైన క్రైస్తవ జీవితమును జీవించుచు ఈ భూమి మీద నీ యాత్రను కొనసాగించు కొనగలవా? దేవుని వాక్యమునకు విధేయత చూపించ లేని విశ్వాసము నీకున్న యెడల అట్టిది వ్యర్థమని గమనించుము. "కుమారుని యందు విశ్వాస ముంచువాడే నిత్య జీవము గలవాడు; కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వాని మీద నిలచి యుండును" అని దైవవేదము బోధించు చున్నది (యోహాను 3:36).

మనము రక్షింపబడవలెనంటే విశ్వాసము అవుసరమని దేవుని వాక్యము బోధించుచున్నది. అయితే విధేయతచూపు విశ్వాసమును దేవుడు మననుండి కోరుచున్నారు. మా రేడియోకార్యక్రమ మును విని అనేకులు క్రీస్తునందు విశ్వాసము కలిగి యున్నట్లు మాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అందుకై మేము చాల సంతోషించుట యేగాక దేవునికి కృతజ్ఞత చెల్లించుచున్నాము. అయితే అట్టివారు తమ విశ్వాసమును రహస్యముగా యుంచుకొనక బహిరంగముగా క్రియల ద్వారా కనుబడరచవలెనని దేవుడు కోరుచున్నారు. క్రీస్తునందు విశ్వాసముంచిన మీారు మీపాపముల నిమిత్తమై మారుమనస్సు పొందవలెనని ఆయన కోరుచున్నారు. మారు మనస్సు పొందని యెడల మీారందరు నశింతురు అని యేసు చెప్పుచున్నాడు. (లూకా 13:3). అటుతరువాత యేసుక్రీస్తునందున్న మీవిశ్వాసమును బహిరంగముగా ఒప్పుకొనవలెనని ఆయన కోరుచున్నారు: "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును" అని యేసు చెప్పెను. మీరట్లు చేసి క్రీస్తునామములోనికి బాప్తిస్మము పొంది మీ విశ్వాసమునకు విధేయులగుడి. తనకు విధేయులై వారందరికీ క్రీస్తు నిత్య రక్షణకు కారకుడాయెను అని హెబ్రీ 5:9 బోధించుచున్నది. ఆయన యిచ్చు నిత్య రక్షణను చేపట్టవలెనంటే అది ఈనాడే మీకును సాధ్యమే !!.

## దేవుని కాపుదల
### ( The Providence of God - 1 )

పరమందొక దేవుడున్నాడు. అది మనకెట్లు తెలియును? ఏలయనగా ఆయన మానవుల జీవితాలను పాలించువాడు. దీనిని మానవుడు గ్రహించు కొనుటకష్టము. దేవుడు ఆయా దేశముల యొక్కయు లేక మానవుల యొక్కయు పనులలో నేరుగా జోక్యము చేసికోడుగనుక ఆయన సజీవుడు కాదని కొందరు తలస్తారు.

నయమగును. యదార్థత, నమ్మకత్వము, పట్టుదల, శ్రమ మొదలగు సూత్రములు ఎట్లు అభివృద్ధి జెందును? క్రమక్రమంగా, తాను భుజించు ఆహారమును మానవుడెట్లు సంపాదించును? పరలోకమునుండి నేరుగా దూతలు అతనికి దానిని అందించు చున్నారా? కానే గాదు, గాని మానవుడు భూమిని దున్నాలి, పంటను నాటాలి, సాగుచేయాలి తదుపరి కోత కోయాలి. మన ప్రమేయం యేమిలేకుండా దేవుడు ఈ అవుసరాలన్నీ తీర్చుటలేదు గనుక ఆయన లేడని మనం ముగింపుకు రాము కదా.

**బలప్రయోగము కంటే బోధన పరచుట శ్రేష్టము:**

దేవుడు మనకళ్లకు ఎదురుగా కనబడుటలేనందున, పై నుండి మనకు వినబడేలాగున పలుకుట లేనందునను, లేదా ఎవరినైనా ఫలాని విధముగా పని చేయాలని ఆదేశించుట లేనందునను ఆయన సజీవుడైలేడని మనం ఎందుకు అనుకోవాలి? అయితే బలప్రయోగము కంటే బోధపరచుట ఎంతో శ్రేష్టమని మనం గుర్తుంచుకోవాలి. మానవుని హృదయాన్ని పాలించుట కొరకు దేవుడు ప్రేమను, భాగస్వామ్యాన్ని, నమ్మకత్వాన్ని వినియోగించుచున్నారు. యిది మరింత శ్రేష్టమైన పద్ధతి.

**క్రీస్తు జననము ఆర్భాటములేనిది :**

దేవుడు మానవునికి తన్నుతానే ప్రత్యక్షకొనగోరారు. సీనాయి కొండమీద దేవుడు ఉరుముల ద్వారాను, మేఘముల ద్వారాను భౌతికంగా తన ప్రత్యక్షతను కనుబరచారు. గాని ఇశ్రాయేలీయులు త్వరలో దానిని మరచిపోయారు. తన కుమారుడు మానవుల మధ్య నివసించాలని దేవుడుకోరారు. అయితే ఆయన దానినెట్లు చేసారు? ఉరుముల ద్వారాను, మెరుపుల ద్వారాను, భూకంపము వలనను దేవుడు తన కుమారుని పరము నుండి క్రిందికి పంపించారా? లేనే లేదు! సరి గదా ఆయన ఒక శిశువుగా ఈలోక మందు జన్మించాలని సంకల్పించారు. అదెట్లు జరిగింది?

కన్య మరియు గర్భము ధరించుటలో అద్భుతమే జరిగింది. దానికి సంశయము యేమీ లేదు, గాని మిగతా సంగతులన్నియు సహజ సిద్ధముగా జరుగునట్లు దేవుడు ఏర్పాటు చేసి కొన్నారు, పర్యవేక్షించారు గాని అద్భుతరీతిగా మాత్రము కాదు.

**సహజసంఘటనల వలన క్రీస్తు బేత్లెహేములో జన్మించారు :**

క్రీస్తు బేత్లెహేములో జన్మిస్తారని దేవుడు తన ప్రవక్తల ద్వారా మున్నెన్నడో ప్రవచించారు. అయితే అదెట్లు నెరవేరింది? యేసు తల్లి యైన మరియ బేత్లెహేముకు ఉత్తరముగా యున్న నజరేతులో నివసించుచుండెను. దేవుడు

**ఒకప్పుడు దేవుడు నేరుగా జోక్యము చేసికొన్నారు:**

ఒకప్పుడు దేవుడు నేరుగా జోక్యం చేసికొన్నారు. ఆయన ఏదెనువనంలో చలిస్తు ఆదాముతో నేరుగా మాట్లాడేవారు. ఆయన మోషేకు సీనాయి కొండమీద దర్శన మిచ్చారు. మోషే ఆయనముఖమును గాక వీపును చూచుటకు అనుమతినిచ్చారు. మానవుడు పాపము చేయగా భూమిని నాశనంచేయుటకు ఆయన జలప్రళయమును పంపారు. తమ పాపములను బట్టి పట్టణములను ఆయన నీటముంచారు. సింహములగుహాలో నుండి ఆయన దానియేలును రక్షించారు. అగ్నిగుండము నుండి ముగ్గురు హెబ్రీయువకులను రక్షించారు. యోనా ఆయనకు అవిధేయత చూపగా అతని మ్రింగివేయుటకు ఒక్క పెద్దమత్స్యమును సిద్ధపరచారు. ఇశ్రాయేలీయులు ఆరిన నేలనునడుచునట్లు ఎర్ర సముద్రమును, యొర్దానునదిని రెండు పాయలుగా చీల్చారు. క్రీస్తును, ఆయన అపొస్తులులును దయ్యములను వెళ్లగొట్టారు, మృతులను లేపారు, గ్రుడ్డివారి కన్నులు తెరిచారు, రోగులను బాగుచేసారు.

గాని నేడు దేవుని శక్తి ఈలాగున భౌతికంగా ప్రదర్శింపబడుట మనము ఎన్నడు చూడము. అనీతిమంతులవలె నీతిమంతులు కూడ రోగ పీడితులవుతారు, మరణిస్తారు. దుర్మార్గులు సంపన్నులవుతారు, దేవుని జోక్యము లేకయే యుద్ధములు చెలరేగుతాయి. ఒక సైన్యాన్ని ఓడించుటకు దేవుడు ఎన్నడు వడగండ్లను పంపడు, వేరొకసైన్యానికి విజయం కలుగజేయడు.

**నేరుగా జోక్యము ఉన్న విధానము ఒక్కటేకాదు**

దేవుడు సజీవుడై యుంటే, ఎందుకు జోక్యము చేసికోడు? సర్వ శక్తిమంతుడైన దేవుడు నేరుగా జోక్యము జేసికొని తన శక్తిని ప్రదర్శించుటకు ఆయనకున్న విధానము ఒక్కటియే కాదు. నేరుగా జోక్యము చేసికొని శిక్షించుటయో, బహుమతుల నిచ్చుట యోచేస్తే తాత్కాలికి ఫలితములు కనబడ వచ్చును గాని మానవునికి నైతిక, మానసిక, భావపూరిత, ఆత్మీయావుసరములు భౌతిక అవుసరములవలె ఎన్నో యున్నవి.

**పెరుగుదలకు సమయంకావాలి :**

మానవుడు మానసికంగా ఎట్లు పెరుగును? జ్ఞానమును అతని మెదడు లోనికి బలవంతముగా నేరుగా సప్లయి చేయుట వలనకాదు. మరణాన్ని, దుఃఖాన్ని, నిరాశను మానవుడు ఎదుర్కొనునప్పుడా మానసిక గాయములు ఎట్లు మాన్పివేయబబడను? అట్టి గాయములు అకస్మిక భౌతిక మార్పుల వలన కాదు గాని, కాలమును బట్టి క్రమేపి అవి

బేత్లెహేములో యున్న ఒక కన్యను ఎంచుకొని ఆమె గర్భము ధరించునట్లు చేయగల్గును. గాని ఆయన అట్లు చేయ లేదు. ఒక వందమైళ్ల దూరములో యున్న ఒకకన్యకు ఆయన దర్శనమిచ్చెను.

అయితే ఆమెను బేత్లెహేముకు ఆయన ఎట్లు రప్పించగలడు? క్రీస్తు అక్కడ జన్మించునని ఆయన ముందుగానే చెప్పెను గదా? ఆయన ఒక అద్భుతము ద్వారా ఆమెను నజరేతునుండి బేత్లెహేముకు పంపించునా? కానేకాదు. గాని శక్తివంత మైన రోమా ప్రభుత్వము అందరు ప్రజా సంఖ్యలో వ్రాయబడుటకు తమతమ పట్టణములకు వెళ్లవలెనని ఆజ్ఞ జారీ చేసెను. నెలలునిండిన తన భార్యను నజరేతునుండి బేత్లెహేముకు యోసేపు తీసికొని వెళ్లునట్లు మరొక సంఘటన యేదీ ప్రోత్సహించకపోవును. అయితే యోసేపు మరియలు బేత్లెహేముకు వెళ్లి నప్పుడు దేవుని ప్రవచనమును వారు నెరవేర్చుచున్నట్లు ఎరిగియుండక పోవు ను. రోమా ప్రభుత్వము జన సంఖ్యను గూర్చిన ఆజ్ఞను జారీచేసినప్పుడు, క్రీస్తు బేత్లెహేములో జన్మించునట్లు దేవుని చిత్తప్రకారము చేసారని వారెరిగి యుండరు. ఈ సంఘటనలన్నీ సహజం గానే జరిగినట్లు పైకి కనబడుచున్నను లేఖనములను నేడు మనం పరిశీలించున పుడవన్నీ దేవుని భవిష్యత్ సంకల్పము వలన జరిగెనని గ్రహించ గలముగదా, దేవుడు అద్భుతము ద్వారా గాక సహజ సిద్ధముగా సమస్తము జరుగునట్లు వెనుక యుండి నడిపించెను.

"కాలము పరిపూర్ణమైనప్పుడు"

కాలము పరిపూర్ణమైనప్పుడు క్రీస్తురావలెనని దేవుడు సంకల్పించెను (గలతీ 4:4). నెబుకద్నెజరు రాజు యొక్క రాజ్యము తనకంటె బలహీనమైన రాజ్యముచే తొలగించబడునని దేవుడు ముందుగానే తెలియుజేసెను. యిది అలెగ్జాండరు చక్రవర్తిద్వారా నెరవేరెను. ఇదంతయు ఎట్లు జరిగెను? దేవుడు నేరుగా జోక్యము చేసికొనినందుననా? అంతా సహజంగానే జరిగినట్లు కన బడినా, దానియేలు చెప్పినట్లు, "మహోన్న తుడగు దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు ఎవరిని స్థాపింపగోరునో వారిని స్థాపించునను" సూత్రమును బట్టి జరిగెను (దానియేలు 5:21).

చివరిగా ఏడు కొండలపైనున్న రోమా సామ్రాజ్యము స్థాపించబడెను. వివిధ రాష్ట్రములను పాలించుటకు అది రాజులనేర్పాటు చేసి అనేక సంవత్సరముల క్రితమే, "ఆరాజుల కాలములో పరలోక మందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించు ను దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆరాజ్యము దాని పొందిన వారికి గాక మరెవరికిని చెందదు; అది ముందు చెప్పిన

రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయునుగాని అది యుగయుగములు నిలుచును" అని దేవుడు ప్రవచించెను (దానియేలు 2:44).

బబులోనును ఓడించిన పర్షియా రాజులు, అలెగ్జాండరు చక్రవర్తి, రోమా దేశపురాజులు కూడ వారు దేవుని అనుమతి చొప్పున, ఆయన చిత్తమును బట్టిపాలించు చున్నారని ఎరిగియుండలేదు, వారు చేసిన దంతా ఒక నాగరికతను, ఒక భాషను, ఒక సంస్కృతిని సిద్ధముచేసి రక్షకుని జననము కొరకు కాలమును పరిపూర్ణము చేసి యుండిరి.

**అన్ని సంఘటనలు దేవుని కాపుదలలో పర్యవేక్షింపబడెను:**

ఈ సంఘటనలన్నీ ఒక్క మారే జరుగలేదు. ఇప్పటివరకు జరిగినవన్నీ, కాలాంతము వరకు జరిగేవన్నీ దేవుని శక్తివలన ఆయన కాపుదల చొప్పున జరిగెను, జరుగును. యేసుక్రీస్తు "రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై" యున్నాడని ప్రకటన 19:16 చెప్పుచున్నది. క్రీస్తు సమస్తాధిపత్యము కంటె, శక్తి కంటే ప్రభుత్వము కంటెపైగా యున్నవాడని ఎఫెసీ 1:21 చెప్పుచున్నది. దేవుడే రాజ్యములను, రాజులను ఏర్పాటు చేయును, నిర్మూలించును అని దానియేలు 5:21 చెప్పుచున్నది.

యిది యదార్థమని కొందరు భూలో కాధిపతులు గుర్తించారు, మరి కొందరు గుర్తించలేదు. వారు తమ స్వంతబలము మీదనే నమ్మిక యుంచారు గాని "ఏరాజును సేనాబలము చేత రక్షింపబడడు, ఏవీరుడును అధికబలము చేత తప్పించుకొనడు" అని దేవుడు చెప్పుచున్నారు (కీర్తన 33:16). "యెహోవా యిల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే, యెహోవా పట్టణమును కాపాడని యెడల దాని కావలి కాయువారు మేలుకొని యుండుట వ్యర్థమేయని" దావీదు పలికాడు (కీర్తన 127:1).

రాజులు, అధిపతులు తాము పైకి తీసికొచ్చిన వారి చేతనే సాధారణముగా కూలద్రోయబడుదురు. కూలద్రోసిన వారిని వారు నిందింతురు గాని వాటన్నిటి వెనుక యెహోవా హస్తమున్నట్లు వారు గమనించితే మంచిది. "ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడియున్నవి" (రోమా 13:1). "ఇదిగో నేను నేనే దేవుడను, నేను తప్ప వేరొక దేవుడు లేడు. మృతినొందించువాడను బ్రదికించువాడనునేనే, గాయపరచువాడను స్వస్థపరచువాడను నేనే. నాచేతిలో నుండి విడిపించువాడెవడును లేడని యెహూవా సెలవిచ్చుచున్నారు (ద్వితీ 32:39).

# దొర్కా నీతిక్రియలను అల్లిన స్త్రీ
## (Dorcas, Sewing Good works)

యెరూషలేముకు వాయువ్య దిశగా, మధ్యధరా సముద్రతీరమున 45 మైళ్ల దూరములో యొప్పే పట్టణము న్నది. పాలస్తీనా దేశమునకు అది ముఖ్యమైన ఓడరేవు. యెరూషలేము దేవాలయ నిర్మాణ సమయమున సొలొమోను దేవదారు మ్రానులను లెబానోను నుండి యెరూషలేముకు యొప్పేద్వారా రవాణా చేయించెను. తదుపరి హేరోదు దేవాలయమును నిర్మించినప్పుడు అతడు యొప్పే ఓడల రేవు ద్వారా దేవదారు మ్రానులను తీసికొనివచ్చెను. యోనా కూడా యొప్పేలో ఓడ యెక్కి దేవుని సముఖము నుండి తర్షీషుకు పోదలచెను. లూకా అపొస్తలులకార్యములు వ్రాయుసరికి యూదులు, అన్యజనులు కూడా యొప్పేలో నివసించుచుండిరి.

క్రీస్తు సంఘ ఆరంభదశలోనే యొప్పే సంఘములో యూదులు, అన్యజనులు కూడ యుండిరి. అప్పుడు దొర్కా సంఘటన జరిగెను. అందువలన గ్రంథకర్తయైన లూకా దొర్కా యొక్క యూదా పేరును, గ్రీకు పేరును కూడ వినియోగించినట్లు మనము చూడ గలము. ఆమె హెబ్రీ పేరు తబిత , గ్రీకు పేరు దొర్కా ఈ రెండింటి భావము 'లేడి' యని అర్థము.

దొర్కా యేసుయొక్క శిష్యురాలు. అనగా నేర్చుకొనునదియని అర్థము. "మీరు నా వాక్యమునందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుందురని" యేసు చెప్పెను (యోహాను 8:31). యేసు తన 12 మంది శిష్యులను అపొస్తలులుగా నియమించెను (లూకా 6:31). ఆమె సత్క్రియలను ధర్మకార్యములను బహుగా చేసియుండెనని లూకా తెలియజేయు చున్నాడు. సత్క్రియలు అనగా నీతి క్రియలు చేయుటలో ఆమె చురుకుగా యుండెను. ఆమె అక్కరగల వారికి సహాయము చేయుటలో ఆసక్తి పరురాలై యుండెను. అవి ధర్మకార్యములని ఇక్కడ చెప్పబడెను. దొర్కా క్రైస్తవురాలైనందున ఆమె యిచ్చే ధనము వారములో మొదటి దినమున ఆరాధన సమయమును ఇచ్చి యుండేది. మరియు ఆమె ధన సహాయము మాత్రమే గాక పేదలకు, అక్కరగలవారికి పలువిధములుగా సహాయపడుచు యుండేది.

దొర్కాకాయిలాపడి చనిపోయెను. ఆమెకు ఏజబ్బు చేసి చనిపోయెనో, ఎంతకాలము జబ్బుపడి యుండెనో లూకా

మనకు చెప్పలేదు. నాటి ఆచార ప్రకారము దొర్కా యొక్క శవమును కడిగి మేడ గదిలో పరుండ బెట్టిరి. తాము చనిపోగా వెంటనే పాతిపెట్టబడకుండా మేడగదిలో ఎందుకు ఉంచబడెనో లేఖనములు తెలియజేయుట లేదు.

దొర్కా చనిపోగా లుద్ద యొప్పేకు దగ్గరగా ఉండుటచేత పేతురు అక్కడ ఉన్నాడని శిష్యులు విని అతడు తడవు చేయక తమ యొద్దకు రావలెనని వేడుకొనుటకు ఇద్దరు మనుష్యులను అక్కడకు పంపిరి. యొప్పేకు లుద్ద పదిమైళ్ల దూరములో యుండెను గనుక దొర్కా శవము పాడైపోక ముందు అతడు వచ్చి ఆమెకు జీవముపోయ వచ్చుననే ఉద్దేశముతో ఆమె శరీరము మేడగదిలో యుంచబడెను.

పేతురు అక్కడకు చేరినప్పుడు వెంటనే మేడగదిలోనికి అతని తీసికొని పోయిరి. దొర్కా సహాయము చేసిన అనేకమంది విధవరాండ్రు ఏడ్చుచు అక్కడ ఉండిరి. దొర్కా వారికి కుట్టి యిచ్చిన అంగీలును, వస్త్రములును వారతనికి చూపిరి. పేతురు శవము దగ్గిర యున్నవారి నందరిని వెలుపలికి పంపివేసెను. అతడు మోకాళ్లని ప్రార్ధన చేసెను అతడు శవము వైపు తిరిగి తబితా లెమ్మనగా ఆమె కన్నులు తెరచి లేచి కూర్చుండెను. అతడామెకు చెయ్యి యిచ్చి లేవనెత్తి మిగతా వారిని పిలిచి ఆమెను సజీవురాలనుగా వారికి అప్పగించెను.

పేతురు పరిశుద్ధులను, విధవ రాండ్రను పిలిచి.. అని లేఖనములు చెప్పుచున్నవి. అనగా అక్కడ యున్న వారందరు క్రైస్తవులు కారని గ్రాహ్య మగుచున్నది. దొర్కా వస్త్రములను యిచ్చిన వారందరు క్రైస్తవులు కాక పోవచ్చును. దొర్కా విశ్వాసులకు, అవిశ్వాసులకు కూడ సహాయపడెను. ఆమెయొక్క సత్కార్యములు అక్కరగల వారి యెడల యుండెను. వారందరు విశ్వాసులు కాకపోవచ్చును.

దొర్కా తిరిగి బ్రతికినదను సంగతి యొప్పేయందట వెంటనే తెలిసికొనబడెను. అనేకులు ప్రభువు నందు విశ్వాసముంచిరి. వారు వాక్యమును వినిరి (రోమా 10:17). విశ్వసించిరి (అపో.కా. 8:37). పాపముల విషయమై మారుమనస్సు పొందిరి (అపో.కా. 17:30), క్రీస్తు నందలి విశ్వాసమును నోటితో ఒప్పుకొనిరి (రామా 10:9-10), మరియు బాప్తిస్మము పొందిరి (అపో.కా. 2:38). ఒక్క స్త్రీ ఆమె చేయగలిగినది చేసినందున నరకాగ్నికి పాలుకాకుండా అనేక ఆత్మలు రక్షించబడెను.

**నేర్చుకొన దగిన సూత్రములు :**

దొర్కా తన విశ్వాసమును క్రియాజనితము చేసినది :

యాకోబు 2:14-18 ఇట్లు చెప్పుచున్నది : "నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా? సహోదరుడైనను, సహోదరియైనను దిగంబరులై ఆనాటికి భోజనము లేక యున్నప్పుడు మీలో ఎవడైనను శరీరమునకు కావలసినది ఇయ్యక -సమాధానముగా వెళ్లుడి, చలికాచుకొనుడి తృప్తిపొందుడని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము ? అలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటరిగా ఉండి మృతమైనదగును. అయితే ఒకడు -నీకు విశ్వాసమున్నది, నాకు క్రియలున్నవి; క్రియలు లేకుండ నీవిశ్వాసము నాకు కనుపరచుము. నేను నాక్రియలచేత నా విశ్వాసము నీకు కనపరతునని చెప్పును".

దొర్కా దేవుని ప్రేమించుచున్నట్లు క్రియలలో కనుబరచినది. పౌలు క్రేతీయులను తన పత్రికలో నిందించాడు. ఆమె వారి వలె లేదు. క్రేతీయులు దేవుని నెరిగిన వారమని చెప్పుకొనేవారు గాని, వారి క్రియలు అందుకు భిన్నముగా యున్నవి. తమ క్రియలవలన వారు నిజానికి దేవుని తృణీకరించుచున్నారని పౌలు చెప్పాడు. తీతు వారిని హెచ్చరించాలని పౌలు తీతుకు చెప్పాడు (తీతు 1:12-16). మత్తయి 25:34 -36 లో యేసు చెప్పిన మాటలకు ఉదాహరణగా దొర్కా జీవించినది. అవుసరములలో యున్న వారికి మనము సహాయము చేసినప్పుడు మనం క్రీస్తుకే సహాయము చేయుచున్నామని ఆయన చెప్పారు. అక్కరగలవారికి మనం సహాయం చేయక పోతే మనం ఆయనను నిరాకరించిన వారమగుదుము, మరియు తగురీతిగా శిక్షింపబడుదుము. ఒక్క తలాంతు పొందిన వానివలె దొర్కా తన తలాంతును పాతి పెట్టలేదు, సరిగదా యితరులకు సహాయ పడు నిమిత్తము దానిని సమృద్ధిగా వినియోగించెను.

దొర్కా ఆదివారమున మాత్రమే ఆరాధించే వ్యక్తికాదు. క్రైస్తవురాలిగా యుండాలంటే క్రియ చేయాలని ఆమె గ్రహించెను. తన విశ్వాసమును యితరులకు చూపించుటకు ఆమె తన తలాంతును వినియోగించెను. నీవు వినియోగించుచున్నావా? నీవు చనిపోయినప్పుడు నీవు ఆరాధన చేయు సంఘము నీకొరతను, నీగొప్ప పనులను పోగొట్టు కొన్నట్లు భావించెదరా? నీ అంత్యక్రియ దొర్కావలె యుండునా ?

**దొర్కా అవసరాన్ని గమనించి దానిని తీర్చినది:**

దొర్కా యొప్పేయను ఓడరేవు పట్టణములో నివసించెను. ఓడలు పగిలి, నావికులు చనిపోవుట తరుచు జరుగు చుండెను. గనుక తండ్రిని, భర్తను కోల్పోయిన అనేక కుటుంబములు అక్కడ ఉండి యుండెను. తత్ఫలితముగా ఆదాయమును. జీవనోపాధిని కోల్పోయిన అనేక కుటుంబాలు అక్కడ యుండెను. అట్టివారికి వస్త్రములు కుట్టి యిచ్చుటకు దొర్కా ఉపకరించెను. బీదలను ఎవరూ ఎందుకు ఆదుకొనుట లేదాయని అమె ఆలోచించుచు కూర్చొనలేదు. తమ అవసరములను తాము తీర్చుకోలేక పోయినందుకు అమె బీదలను విమర్శించలేదు. దేవుడు తన కిచ్చిన సామర్థ్యములను, సూది ద్దారములను వినియోగిస్తూ బీదలకు ఆమె అంగీలు కుట్టి యిచ్చుచుండెను.

పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "కావున తల పెట్టుటకు సిద్ధమైన మనస్సు మీలో ఏలాగు కలిగెనో, ఆలాగే మీ కలిమికొలది సంపూర్తియగునట్లు మీరు ఆ కార్యమును ఇప్పుడు నెరవేర్చుడి. మొదట ఒకడు సిద్ధమైన మనస్సు కలిగి యుంటే శక్తికి మించి కాదుగాని కలిమి కొలదియే యిచ్చినది ప్రీతికరమగును" (2 కొరింథీ 8:11-12). మనకు కలిగిన దానిని దేవుని సేవార్థమై వినియోగించాలని దేవుడు కోరును. మనం ధనికులమయ్యేవరకు యితరులకు సహాయం చేయుటకు కనిపెట్టరాదు.

**సంఘమునే దొర్కా తన కుటుంబముగా ఎంచుకొనెను:**

దొర్కా యొక్క కుటుంబమును గూర్చి లేఖనములు మౌనియై యున్నవి. గనుక అమె పిల్లలులేని విధవరాలు గాని, లేక అవివాహితగాని అయ్యుండ వచ్చును. తన భౌతిక కుటుంబావు సరములు యేమీలేనందున సంఘ కుటుంబావు సరములను గూర్చి అమె యోచించుచుండెను. ఆమె చనిపోయి నప్పుడు క్రైస్తవులు, సంఘసభ్యులు ఆమెచుట్టు యుండిరి. భర్త, పిల్లలు కలిగి యుండిన కొందరు క్రైస్తవ స్త్రీలు మార్కు 14:26లో చెప్పబడినరీతిగా ప్రభువు యెడల్ల నమ్మకముగా యుండు టలేదు. అది కష్టతరమే అయినను దేవుని సన్నిధి నుండి మనలను వేరు చేయు సంబంధ బాంధవ్యము నుండి మనము కొంత మట్టుకు వేరుగా యుండాలి. "సమ్మతింపకుండా ఇద్దరు కూడినడుతురా? "యని ప్రవక్తయైన ఆమోసు ప్రశ్నించాడు (ఆమోసు 9:3). వేర్వేరు మార్గములలో నడువనెంచు కొనిన ఇద్దరు వ్యక్తులు ఒకే సమయ మందు ఒకే మార్గములో ఒకే దిశగా నడువలేరు. కుటుంబ సభ్యులలో కొందరు క్రీస్తు యిచ్చు రక్షణలోనికి

రాకుండ యుంటే మిగతా వారితో కలిసి ఆత్మీయ మార్గమున నడువ లేరు. నమ్మకముగా యున్న క్రైస్తవులు లోకస్థులతో కలిసి విలాసములలో పాల్గొనలేరు. అవిశ్వాసులతో బైబిలు అంశములు స్టడీ చేయుట క్రైస్తవులకు కష్టమే క్రైస్తవేతరులైన మన మిత్రులు మనం క్రైస్తవులతో సమయము గడుపుటకు యిష్టపడరు. క్రైస్తవులు ఒకని యందొకడు అనురాగము కలిగి ఒకని నొకడు గొప్పగా ఎంచుకొన వలెనని పౌలు చెప్పాడు (రోమా 12:10). క్రైస్తవులు క్రైస్తవులతో ఎక్కువ సమయము గడపాలి. మన కుటుంబ బాధ్యతల వలన మన ఆత్మీయ బాధ్యతలు కుంటుపడకుండా చూచుకోవాలి.

నీవు అవివాహితురాలివైతే నీ స్నేహము ఎవరితో యున్నదో మరీ జాగ్రత్తగా చూచుకోవాలి. నీకు కాబోయే భర్త క్రీస్తు సంఘ సభ్యుడై యుండులాగున నీవు ప్రార్థించి, ప్రయత్నించాలి.

క్రైస్తవులు క్రైస్తవేతరులను వివాహ మాడితే, కొంతకాలానికి వారు సంఘము నుండి తొలగిపోయే ప్రమాదమున్నది. లేదా వారు బలహీనులైన సభ్యుల గుదురు. వారికి కలిగే పిల్లలు తలిదండ్రుల భిన్నమైన విశ్వాసమువలన గజిబిజియగుదురు, దేవునికి దూర మగుదురు. నీవు క్రైస్తవురాలివై యుండి, నీభర్త క్రైస్తవుడు కాకపోతే 1పేతురు 3:1-2లో చెప్పబడిన హెచ్చరికలను గమనించుము. నీ భర్తను క్రీస్తు లోనికి మార్చుము. అది జరిగే వరకు నీవు ప్రేమించి విధేయతచూపు మంచి భార్యగా యుంటూ నీజీవితములో దేవునికే ప్రధమస్థానము ననుగ్రహించుము. ప్రభువులో బలముగా యుండుము.

నీవు దొర్కావలె యున్నావా? నమ్మకమైన క్రైస్తవులతో నీ సమయము గడుపుటకు ఇష్టపడుదువా? లేదా క్రైస్తవులతో నీ సమయమును గడుపుటకు ఇష్టపడుదువా? లేదా క్రైస్తవేతరులైన మిత్రులతోను బంధువులతోను కాలము గడుపుదువా? దొర్కావలె దేవుని కుటుంబ సభ్యులతో సన్నిహిత సంబంధము కలిగి యుండుటకు ఎంచుకొనుము.

## నూతన సంవత్సరము
## (The New Year)

"నీదేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలు కొని సంవత్సరాంత మువరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును" ద్వితి 11:12.

"వెనుకనున్న వాటిని మరచి ముందున్నవాటి కోసమే వేగిరపడుచు క్రీస్తు యేసునందు దేవుని ఉన్నత పిలుపునకు కలిగే బహుమానము పొందవలెనని గురి

యొద్దకే పరుగిడుచున్నాను" ఫిలిప్పీ 3:14.

గత సంవత్సరము గడిచింది ముందున్న ఉజ్వల భవిష్యత్ కొరకు ఎదురుచూచు చున్నాము. మానవుడు ప్రతిదినము ప్రత్యేకరీతిలో క్రొత్త సౌకర్యాలను కల్పించు కుంటూ పరిస్థితులను ఆధునీకరించుకొ నుటకు తహ తహలాడుచున్నాడు. (ఉదా. విమానాలు, టీవిలు, కంప్యూటర్లు, ఈ మెయిల్స్, సెల్‌ఫోన్స్, సెటిలైట్స్, ఫేస్‌బుక్, వెబ్‌కామ్ మొదలగునవి). ఈ లోకజ్ఞానం మానవుని మేధస్సులో అతి వేగంగా పరుగెడుతుంది. ప్రపంచం చాలా దగ్గరవుతుంది. దినములు, మాసములు, సంవత్సరములు మారుచున్నవి ప్రభుత్వా లు, ప్రభుత్వ విధానాలు, వాతావరణ పరిస్థితులు, మానవుని స్థితిగతులు మార్పు చెందుచున్నవి.

ఎన్ని మారినా, ఎన్ని గతించి పోయినా సజీవ వాక్యమైయున్న దేవుడు మార్పుచెందనివాడు. ఆయన వాక్యము స్థిరమైనది. నమ్మకమైనది బలమైనది. ఆయనయందు విశ్వాసముంచిన వారిని బ్రతికించి నిత్యజీవమును అనుగ్రహిం చును.

క్రీస్తులో నూతన పరచబడుటకు కొన్ని అంశములను బైబిలు గ్రంధము నుండి పరిశీలింతము.

**1. నూతన నిబంధన :**

తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసు క్రీస్తు ద్వారా ప్రజలతో నూతన నిబంధన చేసాడు. ఇది నిత్యనిబంధన. యేసుక్రీస్తు మానవుల పాపపరిహారార్థమై సిలువలో బలియై రక్తము చిందించుట ద్వారా నూతన నిబంధనచేసారు. నూతన నిబంధన అమలులోనికి రాగానే పాతనిబంధన నెరవేర్పు పూర్తియైనది. ఇపుడు మనము నూతన నిబంధన క్రింద యున్నాము,

**2. నూతన సృష్టి :**

"ఎవడైనను క్రీస్తు యేసునందున్న ఎడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను ఇదిగో సమస్తమును క్రొత్త వాయెను" 1కొరింథి 5:17.

ఎవరైతే పాపముల నిమిత్తము మారుమనస్సు పొంది యేసు దేవుని కుమారుడని ఒప్పుకొని, విశ్వసించి బాప్తీస్మము పొందుతారో వారు నూతన వ్యక్తిగా మారుదురు. అతడు నూతన సృష్టి కనుక అతనిలోని కఠిన హృదయాన్ని తీసివేసి మెత్తని హృదయాన్ని దేవుడు అనుగ్రహిస్తాడు.

**3. నూతన జన్మ :**

ఒకడు క్రీస్తు లోనికి నూతన సృష్టిగా మారాలంటే నూతన జన్మ పొందాలి. నికోదేము క్రొత్తగా జన్మించుట అనగా నేమి? అని యేసుక్రీస్తును అడిగినపుడు ఆయన ఈవిధముగా చెప్పెను "ఒకడు నీటి మూలముగాను

ఆత్మమూలముగాను జన్మించాలి". ఇది ఆధ్యాత్మిక పునర్జన్మ. క్రీస్తునందు బాప్తీస్మము పొందుట ద్వారా తిరిగి జన్మించాలి.

**4. నూతన స్వభావము :**

ఎఫె 4:22-24 కావున మును పటి ప్రవర్తన విషయములోనైతే మోస కరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదులుకొని మీచిత్త వృత్తియందు నూతన పరచబడిన వారై నీతియు యదార్థమైన భక్తియు గల వారై దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొన వలెను. ఎఫెసీ 2:13 మునుపు దూరస్థులై యున్న మీరు ఇప్పుడు క్రీస్తు యేసు నందు క్రీస్తురక్తము వలన సమీపస్థులై యున్నారు.

అప్పుడు పౌలువలె జీవించునది నేను కాదు క్రీస్తే నాయందు జీవించు చున్నాడు అని చెప్పగలగాలి. పాతద్రాక్షర సపు తిత్తిలో క్రొత్త ద్రాక్షారసమును నింపకూడదు కారణం అది చినిగి పోవును. క్రొత్తది క్రొత్తదే కనుక క్రొత్త స్వభావమును ధరించుకోవాలి.

**5. నూతన మనస్సు :**

రోమా 12:2 "మీరు ఈలోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అను కూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరిక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సుమారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి".

**6. నూతన జీవము :**

రోమా 6:4 "కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తీస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్ట బడితిమి".

**7. నూతన నామము :**

దేవుని మూలముగా పుట్టిన వారు వ్యక్తి మారడమే కాదు వారి పేరు కూడా మారిపోతుంది. క్రీస్తులోనికి బాప్తీస్మము పొందినవారు క్రీస్తును ధరించుకొని యున్నారు గనుక వారికి క్రైస్తవులనే నామము ఈయబడినది. పరలోకంలో ఒక క్రొత్తపేరు ఈయబడునని ప్రభువు చెప్పుచున్నారు. ప్రక 2:17 "ఆ రాతి మీద చెక్కబడిన యొక క్రొత్త పేరుండును. పొందిన వానికే గాని అది మరి ఎవరికిని తెలియదు".

**8. నూతన బలము :**

"సంవత్స రములు జరుగుచుండగా నీకార్యమును నూతనపరచుము" హబక్కూకు 3:2. నూతనకార్యములు, నూతన క్రియలను చేయు దేవుడు నూతన బలమును ఇచ్చేవాడు "జనములారా నూతన బలము పొందుడి" (యెష 41:1). యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలమును పొందుదురు

పక్షిరాజువలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడచి పోవుదురు" యెష 40:31.

శరీరానికి బలము కావాలంటే ఆహారము ఏలాగు అవుసరమో ప్రతీ క్రైస్తవునికి ఆత్మ సంబంధమైన బలము అవుసరము. కావున వాక్యమనే ఆహారంతో, ప్రార్ధన అనే శ్వాసతో మనము శక్తిపొందుతాము. ఆ శక్తితో మంచి పోరాటమును పోరాడుతాం. విశ్వాసము ను కాపాడుకుంటాం మనపరుగు తుద ముట్టించుదాం. అక్షయమైన జీవకిరీటము కొరకు పాటుపడదాం.

**9. నూతన నియమము మత్త 22:37-40**

1. నూతన హృదయముతో నీపూర్ణ ఆత్మతోను నీపూర్ణ మనస్సుతో నీదేవుడైన ప్రభువును ప్రేమింపవలెను.

2. నిన్నువలె నీపొరుగు వానిని ప్రేమింపవలెను.

ఈ రెండు ప్రాముఖ్యమైన ఆజ్ఞలు క్రొత్తనిబంధనలో ఇమిడి యున్నవి. ఇవి క్రీస్తును రుచిచూచిన ప్రతీ క్రైస్తవుడు పాటించవలసిన ఆజ్ఞలు. క్రీస్తునందు మనము కలిగి యున్న ప్రేమను మన ప్రవర్తన ద్వారా సమాజమునకు కనుపరచి అనేక మంది ఆయన తట్టు నూతనముగా త్రిప్పబడులాగున మనము నడుచు కొనవలెను,

**10. నూతన వాత్సల్యత :**

విలాపవాక్యము 3:23 "అనుదినము ఆయనకు వాత్సల్యత నూతనముగా పుట్టుచున్నది". ఆయన కోపించుచునే ఆయన మనలను ప్రేమించుచున్నాడు. తల్లి దండ్రులమైన మనము మన పిల్లల క్షేమముకోరి కొన్నిసార్లు కోపపడుదుము. కొన్నిసార్లు శిక్షించుదుము. కాని మరలా వారిని ప్రేమించి సంరక్షిస్తాము. కావలసిన మంచి ఈవులన్నియూ ఇస్తాము. అంతకన్నా అపరిమితముగా మన దేవుడు మనలను ప్రేమిస్తూ అనుదినము ఆహారమును, ఆరోగ్యమును భద్రతను, ఆయుష్షును ఇస్తున్నాడు. ఇదే దేవుని వాత్సల్యత.

పై విషయములను అనుసరిస్తూ దినదినము నూతన పరచబడుతూ క్రీస్తు యేసును పోలి నడచుకొంటూ ఈ నూతన సంవత్సరములో నిత్యజీవమును పొందుటకు సిద్ధపడుచూ జీవించుదము.

- బి.యస్. ఎ. సువార్త

## నిజమైన ప్రేమ
## (True Love)

బైబిలు ఒక ప్రేమ గ్రంథమై యున్నది. వివాహితులైన దంపతులు ఒండొరులను ప్రేమించుదురని, కలసి సంతోషనుగా యుందురని అది చెప్పు

చున్నది (ప్రసంగి 9:9). ఇస్సాకు రిబ్కాను ప్రేమించెను. ఆమె అతనికి సంతోషము నిచ్చెను (ఆదికా 24:67). హిత్తీయుడైన ఊరియా తన భార్యయైన బెత్షెబాను ప్రేమించి, ఆదరించెను (2 సమూ 12:3). సొలోమోను భార్య అతనికి అందమైన లేడివలె యుండెను. అతడామెను ప్రేమించెను (సామె 5:19). నిజమైన ప్రేమ లక్షణము లను బైబిలు ఇట్లు తెలియజేయుచున్నది.

**నిజమైన ప్రేమ త్యాగ పూరితమైనది :**

ఎంతైనా త్యాగము చేయుటకది సంశయించదు. "నేను నా భార్యను చాల ఎక్కువగా ప్రేమించుచున్నానని" ఒకడు తన మిత్రుని యొద్ద ఒప్పుకొనెను. "క్రీస్తు సంఘమును ప్రేమించినంతగా నీ వామెను ప్రేమించుచున్నావా? యని అతని మిత్రుడ తనిని అడిగెను, "బహుశ అంతలేదేమో" యని అతడు జవాబిచ్చెను. "అట్లయితే నీవామెను ఇంకా ఎక్కువ ప్రేమించాలి" యని అతనికి సలహా ఇయ్యబడెను.

బైబిలు ప్రకారమైన ప్రేమను గ్రహిం చుకొనిన భర్త ఆమెకొరకు అతని ప్రాణము ను సయితము అర్పించును. భార్యకూడ తన భర్తకొరకు అట్లే చేయును (1 యోహాను 3:16; రోమా 5:7). అత్యంతత్యాగము చేయుట మట్టుకు సిద్ధపడిన వ్యక్తి తన భార్యకొరకు లేదా భర్తకొరకు స్వల్ప విషయములలో తప్పక త్యాగము చేయవీల గును. తద్వారా వారిద్దరు దేవునికి మరింత దగ్గరగా చేరుకొందురు. యాకోబు రాహేలును ఎంత ప్రేమించాడంటే ఆమె కొరకు 14 సంవత్సరములు లాబానుకు కొలువుచేసాడు.

**నిజమైన ప్రేమ పట్టువిడువదు :**

అది ఎంత దూరమైనా పయ నించును. ప్రేమ వలన పరిష్కారము లభించును "ప్రేమ అన్నిటిని తాళు కొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును, ప్రేమ శాశ్వతకాలముండును" (1కొరింథీ 13:7,8). అది విడిచి పెట్టి వెళ్లిపోదు (మత్తయి 19:6-9; రోమా 7:2). పక్షవాయువు గల రోగి యొక్క నలుగురు మిత్రులు ప్రేమ వలన అతడు స్వస్థత పడుటకు మార్గమును కనుగొన్నారు. నిజమైన ప్రేమ సృజనాత్మకమైనది. వారు ఇంటిపైకప్పును విప్పి అతని మంచము ను యేసువున్న చోటుకు దింపారు (మార్కు 2:4). అవిశ్వాసియైన భార్య గాని భర్తగాని విశ్వాసి అయ్యే వరకు నిజమైన ప్రేమ ప్రయత్నిస్తాది. నిజమైన ప్రేమ క్రైస్తవ పందెములో వెనుకంజ వేయదు, అపవాదితో చేయు పోరాటము లో వెనుకంజవేయదు (1 కొరింథీ 9:24-27).

నిజమైన ప్రేమ అనేక సంగతులను ఆకళించుకొనును :

తనలో ఇముడ్చు కొనును, పొలు

కళంకమైనను, మచ్చ యైనను ముడత యైనను లేని ప్రేమను గూర్చి చెబుతాడు (ఎఫెసీ 5:27). ఉతికి ఇస్త్రీచేయబడిన వస్త్రము కళంకము, ముడత లేక ఎట్లుం డునో వివాహితులైన దంపతులు అట్లు జీవిస్తు పరలోకము వైపు పయనించాలి. మరల వయసు మీరినకొలది ముడతలు మచ్చలు కలిగినను వీటన్నిటిని అధి గమించి ప్రేమ పయనించును. ఒకరి పొరబాట్లను మరొకరు కప్పిపుంచు కొందురు (కీర్తన 19:12). ప్రేమ అనేక పాపములను కప్పును (1పేతురు 4:8).

దేవుని మహాదినపు రాకడకొరకు సిద్ధపడునట్లు దేవుడు కుటుంబము లనిచ్చారు. దేవుని ఆమహాగొప్ప దినమును ప్రపంచమంతా వీక్షించును. నీవు, నీ జీవిత భాగస్వామి సిద్ధముగా యున్నారా ? (మత్త 25:31-33).

-ఎలెన్ వెబ్‌స్టర్

## దేవునికి బదులు యేదీ లేదు
## (No Substitute for God )

ఈలోకం అంతా దేవుని స్థానంలో ఇంకేదైనా యుంచగలమేమోయని వెదుకుచు యున్నారు. "పాశ్చాత్యదేశ మానవుడు తన వ్యక్తిగత జీవితాన్ని నడిపించ శక్తిగల దేవుని యందు ఏదో ఒక సమయంలో తన విశ్వాసాన్ని కోల్పోయాడు. ఆ దేవుడు తన జీవితాన్ని నడిపించగలడని, తన క్రియలకు ఆయనే తీర్పరియని అతడు విస్మరించాడు. దేవుడు మానవుని సృజించాడనే భావం పాతగిలిపోయింది. మనం పరిణామం జెందాము. నరకాగ్ని గూర్చిన వార్త నమ్మ దగినంతబలముగా లేదు. జీవం అంతా ఏదో ఏక్సిడెంటులా యున్నది. పాపం అనేది సాంఘిక సమస్య, అంత పట్టించు కోదగ్గది కాదు" అని ఒకాయన రీడర్స్ డైజెస్ట్ అనే మేగజైనులో చాలకాలం క్రితం వ్రాసాడు.

దేవునికి బదులు వినాశకరమైన సంగతులను నేటి ప్రజలు వెదుకు చున్నారు. విగ్రహారాధన, జ్యోతిషం, శకునం, వేదాంతం, మత్తు మందులు, మత్తుపానీయములు, ధనం, సుఖం, సౌభాగ్యం, విలాసం వగయిరాలను దేవుని స్థానంలో వారు ఉంచుచున్నారు. అయితే దేవుని నుండి ప్రజలు ఎప్పుడు తొలగి పోదురో అప్పుడు జీవనందుర్భర మవు తాది. కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయి, సాంఘిక వ్యవస్థ కూలిపోతాది, ప్రజలు తమ జీవితాలను పాడుచేసి కొంటారు. దేవుని స్థానంలో దేవునికి బదులు దేనినీ ఉంచలేము!

**1. దేవుడు లేకపోతే మంచికి, నీతికీ ఆధారమే లేదు :**

దేవుడు లేకపోతే ఏమైనా చేసుకోవచ్చు ! హిట్లరు 60 లక్షల మంది యూదులను హత్య చేసినా, స్త్రీలు, పిల్లలతో నిండియున్న విమానాన్ని తీవ్రవాదులు పేల్చి వేసినా తప్పేమీ లేదు. దేవుడు గనుక లేకపోతే తప్పు అంటూయేమీ లేనే లేదు. దేవుడు మానవుని సృజించాడని మనం ఇప్పుడు నమ్మకపోతే, మానవ జీవితాన్ని గూర్చిన ప్రత్యేకత యేమీ లేదని మనం చెప్ప వచ్చును. మానవుని ప్రాణం ప్రత్యేకం కాకపోతే నరహత్య, అభిచారము, మొదలైనవి యేమీనేరము కానేరవు!.

**2. దేవుడు లేకపోతే జీవితానికి అర్థం** యేమీ లేదు, బ్రదికి యుండుటకు భావం యేమీ లేదు. మానవుడు ఒక జీవనశాస్త్రప్రయోగము మాత్రమే అవుతాడు. అతడు ప్రయోజన శూన్యుడై ప్రకృతి వలన చేయబడిన వాడవుతాడు.

**3. దేవుడు లేకపోతే ఈవిశ్వాన్ని గూర్చిన** వివరణ మన యొద్ద యేమీ లేదు. ఈసృష్టిలో యున్న అనేక సంగతులకు వివరణ మనకు యేమీ దొరుకదు. ఒక కందిరీగ కన్ను ఎట్లు కలిగినది? మానవుని మెదడు, అవయ వములు వాటినిర్మాణము, పనిచేయు విధానము, జీవకణము దానినిర్మాణ విధానము మొదలైనవి ఎట్లు వివరించ గలము? ఈ విశ్వంలో యున్న అనేక వింతలు వాటి గంభీరత ఎట్లు వివరించ గలము? ఇవన్నీ వాటికవే ఒక ఏక్సిడెంటువలన కలిగినవా? లేదా సృష్టికర్త అంటూ ఒకడున్నాడా?

**4.** దేవుడు లేకపోతే మనం నిరీక్షణ లేని వారమై మనుష్యులందరికంటె దౌర్భాగ్యులమై యుందుము. ఆధునిక మానవుడు నరక భీతినుండి విడుదల పొందుటకు గాను చేసే ప్రయత్నములో పరలోక నిరీక్షణను కొల్పోయాడని డేవిడ్ క్లెయిన్ గారు చెప్పారు. మానవుడు పుడతాడు, చనిపోతాడు.. అంతా అంతేయని ఆధునిక మానవునితలంపు.

అయితే దేవుడు నిరీక్షణ నిచ్చు దేవుడు, ఆయన లేకపోతే ఈ లోకంలో నిరీక్షణ యేమీలేదు (రోమా 15:13; ఎఫెసీ 5:12). దేవుని యందలి విశ్వాసమే ఈలోకాన్ని గూర్చి మన జీవితాన్ని గూర్చి నిరాశ జెందకుండా యుంచును.

దేవుని స్థానాన్ని మరింకొకటి యేదీ భర్తీచేయలేదు. ఆయన పనిని మరింకొక డెవడు చేయలేదు. మన జీవితానికి భావం యేమైనా వుండాలంటే, దేవుడు దాని కేంద్రబిందువై యుండాలి (మత్త 6:33). దేవునికిబదులు యేదీ లేదు !

-బాబీ డోకిరి

## దేవుడు తానే బయలు పరచుకొనెను
## (God Reveled Himself)

మోషే తన జీవితకాల అంతమందు తన ప్రజలకు దేవుడు చేసిన దంతటినీ వారు జ్ఞప్తికి తెచ్చుకొనవలెనని ప్రయత్నించెను. "భూమి మీద నరుని సృజించిన దినము మొదలుకొని నీకంటె ముందుగా నుండిన మునుపటి దినములలో ఆకాశము యొక్క ఈ దిక్కునుండి ఆకాశము యొక్క ఆదిక్కు వరకు ఇట్టి గొప్ప కార్యము జరిగెనా? దీని వంటి వార్త వినబడెనా? అని నీవడుగుము. నీవు దేవుని స్వరము అగ్నిమధ్య నుండి వినినట్లు మరి ఏజనమైనను విని బ్రదికెనా? మీ దేవుడైన యెహోవా ఐగుప్తులో మీ కన్నుల యెదుట చేసిన వాటన్నిటి చొప్పున ఏ దేవుడైనను శోధనలతోను సూచకక్రియ లతోను మహత్కార్యములతోను యుద్ధము తోను, బాహుబలముతోను చాచిన చేతితోను మహాభయంకర కార్యములతోను ఎప్పు డైనను వచ్చి ఒక జనములో నుండి తన కొరకు ఒక జనమును తీసికొన యత్నము చేసెనా? అయితే యెహోవా దేవుడనియు ఆయన తప్పమరియొకడు లేడనియు నీవు తెలిసికొనునట్లు అదినీకు చూపబడెను" (ద్వితీ 4:32:35).

అయితే మోషే పూర్ణగాథను ఎరిగినవాడుకాడు, ఒక కాలమందు దేవుడే శరీరము దాల్చి మానవుల మధ్య నివసించును. దైవావతారమైన యేసు తండ్రియొక్క మాటలు వినిపించును. ఆయన ఈలోకమునుండి ఒక ఆత్మీయ రాజ్యమును తన కొరకు ఏర్పరచుకొనును. అది శోధనలతోను, ఆశ్చర్యకార్యము లతోను భయంకరకార్యములతోను, బాహు బలముచేత చాచిన జాలి గల చేతుల తోను, భయంకరమైన రోమా దేశపు సిలువ తోను ఆరంభమగును.

మానవుల విశ్వాసము నెలకొల్పు నిమిత్తము దేవుడు మోషే ద్వారా ఆశ్చర్యకార్యములు చేసెను. అయితే యేసు ద్వారా ఆయన మనలను ప్రేమించు చున్నాడనియు, క్షమించుటకు సిద్ధముగా యున్నాడనియు, మనం ఆయనయందు విశ్వాసముంచితే నిత్యము మనలను రక్షించుననియు మనకు విశదపరచి యున్నారు. యెహోవాయే దేవుడు, ఆయన తప్ప వేరొక దేవుడు లేనే లేడు.

– రిక్‌కన్నింగమ్

**మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**– ఎడిటర్**

# శాంతిని కోరుకొనుట

*(Seeking Peace)*

సంఘములోను,సమాజములోను కూడా ఐక్యత కలిగి యుండుట మేలును మనోహరమునై యున్నది."సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము"అని దావీదు పలికాడు(కీర్తన 133:1). మనమందరము ఏక తాత్పర్యము యేక మనస్సు కలిగి యుండాలి(1కొరింథీ 1:10).దేవుని యెడలను ఒండొరుల యెడల ప్రేమ కలిగి యుంటే సహోదరులందరి క్షేమమును కోరుకొందుము."నిష్కపటమైన ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులగుటచేత మీ మనస్సులను పవిత్ర పరచుకొనిన వారైయుండి యొకని నొకడు హృదయ పూర్వకము గాను మిక్కటముగాను ప్రేమించుడి"యని పేతురు చెప్పాడు(1పేతురు 1:22).దేవుని బిడ్డలముగా మనము తండ్రి యొక్క మాటలు వినాలి,ఆయనకు లోబడాలి.ఆయన తన వాక్యములో యేమి బోధించెనో దానిని మనం అంగీకరించాలి.ఆ సత్యము ప్రజలందరికీ సమానముగా వర్తించును.ఆయన ఆత్మీయ కుటుంబములోయున్న వారికి,బయటవారికి కూడా వర్తించును.ఇహపరములయందు అమలులో యుండే గ్రంథము బైబిలు.మరియు దానివలనే ఒకానొక దినమందు మనకు తీర్పు తీర్చబడును(2తిమో 3:16,17;మత్త 16:19;యోహా 12:48).అప్పుడప్పుడు ఆందోళన కలిగించు సమస్యలుద్భవించునని మనం ఎరుగుదుము. ప్రజలను గూర్చిన ప్రేమను బట్టి అట్టి సమస్యలను యదార్థ హృదయముతో న్యాయ సమ్మతముగా పరిష్కరించుకొందుము.ఏది మంచిదో దానినే మనము చేయగోర్తాము.యిట్టి సమస్యలుద్భవించగా,ఎవరో చెప్పినది గాక ఆ సమస్యను గూర్చిన వాస్తవములను మనము తెలిసికోవాలి.ఇద్దరి మధ్య నున్న సమస్య అయితే ఇరుపక్షముల నుండి వాస్తవము లన్నిటిని తెలిసికొన్నామా?ఇద్దరు నమ్మదగిన వాస్తవములనే చెప్పుచున్నారా? సమస్యలుద్భవించినప్పుడు "ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి"యని ఆత్మావేశము వలన యాకోబు చెప్పుచున్నాడు(యాకోబు 4:11).పరసంబధమైన జ్ఞానమును గూర్చి చెబుతూ, "అయితే పైనుండి వచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది,తరువాత సమాధాన కరమైనది, మృదువైనది,సులభముగా లోబడునది,కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునై యున్నది.నీతి ఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును"అని అతడు చెప్పాడు(యాకోబు 3:17-18).

ఏదైనా సంఘర్షణ బైబిలు సూత్రములను బట్టి జ్ఞానముతో పరిష్కరింపబడిన యెడల శాంతి,సమాధానములు,ఐక్యత నెల కొల్ప బడును.

*- E.Claude Gardner*

## మీకొకగొప్పసదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్ధులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప నదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

**Satya Vani**

#7-9-35, Sambamurth Street,
Kakinada - 533 004. Ph: 0884 - 2363722

RNI Regd. No. 69973/98
Postal Regd. No. AP-VM/KD/02/2012-2014

To

From:
SATYA VAKKU
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004